క్లుప్తంగా

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయుడు

బద్వేలు అర్బన్ : స్థానిక ఆంజనేయనగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మాస మూడవ మంగళవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి డ్రై ఫ్రూట్స్‌తో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయుడిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాగిమాను ప్రతాప్‌కుమార్, రవితేజ, దర్శి సుబ్బరాజు, మాలేపాటి నాగేంద్ర, ధర్మేంద్ర, పెంచలయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ



పింఛన్ అందిస్తున్న కౌన్సిలర్లు

ప్రొద్దుటూరు : స్థానిక 18వ వార్డు సచివాలయంలో మంగళవారం నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు కౌన్సిలర్ మహ్మద్ గౌస్, 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా, 20వ వార్డు కౌన్సిలర్ నూకా నాగేంద్ర పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో మంజూరు చేస్తున్న సదరం సర్టిఫికెట్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కౌన్సిలర్లు తహసీల్దార్ నజీర్ అహ్మద్‌ను కలిసి వార్డుల్లో రేషన్ బియ్యం సరఫరాను సక్రమంగా చేపట్టాలని వినతి పత్రం ఇచ్చారు.

మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు



విలేకరులతో మాట్లాడుతున్న హెచ్ఎం

రాజుపాళెం : ఈనెల 14, 15 తేదీల్లో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలను రాజుపాళెంలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేలంగికుమార్, పీడీలు తెలిపారు. వారు మంగళవారం పాఠశాలలో విలేకరులతో ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్, షెటిల్, యోగా, అథ్లెటిక్స్‌లో 9 రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. మండలంలోని జెడ్పీ హైస్కూల్, గురుకుల పాఠశాల, ఎయిడెడ్ పాఠశాలలోని విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. వివరాలకు 94927 07983లో సంప్రదించాలని కోరారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా



క్రీడాకారులతో తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ శివశంకర్‌రెడ్డి, సెక్రటరి నాయబ్ రసూల్

పోరుమామిళ్ల : జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో ఈ నెల 2 నుంచి 4 వ తేదీ వరకు జరిగిన 14 వ జాతీయస్థాయి ఓపెన్ తైక్వాండో పోటీల్లో పోరుమామిళ్ల క్రీడాకారులు రజతం, కాంస్య పతకాలను సాధించి సత్తా చాటారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పోటీల్లో అన్ని రాష్ట్రాల నుంచి 1200 మంది క్రీడాకారులు పాల్గొనగా పోరుమామిళ్ల నుంచి నలుగురు పాల్గొన్నారన్నారు. నలుగురిలో సాహిల్ రజత పతకం, మహమ్మద్‌రఫీ కాంస్య పతకం సాధించారన్నారు.

బి.కోడూరులో ఆశాడే

బి.కోడూరు : మండలంలోని బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్, ఆశా నోడల్ అధికారి పుష్పాంజలి ఆధ్వర్యంలో ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఓటీసీ డాక్టర్ జ్యోత్స్న మాట్లాడుతూ క్షయ వ్యాధిని దేశం నుంచి పూర్తిగా నిర్మూలించాలని, లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చన్నారు. రెండు వారాలకు మించి ఎడతెరిపి లేని దగ్గు, గల్ల పడటం, జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలుంటే గల్ల పరీక్ష చేయించుకోవడంతో పాటు ఎక్స్‌రే తీయించుకోవాలన్నారు. పాజిటివ్ ఉంటే చికిత్సకు మందులు పూర్తిగా ఉచితంగా ఇస్తామని, పై లక్షణాలు ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. సమావేశంలో టీబీ సూపర్‌వైజర్ నరసింహప్రసాద్, ఎస్‌టీఎల్ఎస్ బ్రహ్మారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ జాన్‌విలియం, విజయలక్ష్మి, ఎల్‌డీసీ రాజమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గురువులకు సత్కారం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కొనిరెడ్డి శివచంద్రారెడ్డి

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని పలు పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువుల గొప్పతనాన్ని వివరిస్తూ పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. శ్రీరాములపేటలోని ఉపాధ్యాయసేవా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఉన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి అన్నారు. డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఓబుళ రెడ్డి, నాగేశ్వరరావు, రమణయ్య భాగవతార్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

స్థానిక కొర్రపాడురోడ్డులోని కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు ఏసీ దస్తగిరి, సుబ్రహ్మణ్యాచారి, నాగేశ్వరరావు, రెడ్డెయ్య, వెంకటేశ్వరరెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో..

గీతాంజలి హైస్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ శివరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారిలను ఉపాధ్యాయులు సన్మానించారు. వసంతపేట మున్సిపల్ హైస్కూల్‌లో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి, ఉపాధ్యాయుడు రవిశంకర్‌లను ఇన్నర్‌వీల్ క్లబ్ సెక్రటరీ ఉషారాణి, ట్రెజరర్ అనురాధ, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి, కళ్యాణి, సవిత, వరుణ్ సన్మానించారు. బాలబాలికల గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకలలో రచయిత జింకా సుబ్రహ్మణ్యం, రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్, కృష్ణయ్య, రవిచంద్ర పాల్గొన్నారు. గోపీకృష్ణ పాఠశాలలో కరస్పాండెంట్ కృష్ణప్రదీప్ రెడ్డిని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సత్కరించారు.

అవోపా కార్యాలయంలో..

స్థానిక అవోపా కార్యాలయంలో 35 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు పద్మనాభయ్య, జాయింట్ సెక్రటరీ సుబ్బరాయుడు, ట్రెజరర్ సురేష్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా, వెంకటవరలక్ష్మి, మిట్టా వెంకటేశ్వరరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజీలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంటోనీస్ పాఠశాలలో గురుపూజోత్సవం

కలసపాడు : మండల కేంద్రంలోని సెయింట్ ఆంటోనిస్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు వేసిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చిత్తా బాలిరెడ్డి, జయమ్మ, పాఠశాల కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా సచీంద్ర బాబు

అట్లూరు : మండలంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా సచీంద్ర బాబును ఎంపిక చేసినట్లు ఎంఈఓ విలియంరాజు, ఎంఈఓ–2 ఖాదర్‌వలి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మల్లినేనిపట్నం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.సచీంద్రబాబుకు మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని సుమారు 25 సంవత్సరాలుగా పలు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ అంకితభావంతో ఆయన చేసిన సేవలను గుర్తించి మండలంలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్తించి ఆయనకు సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రమాదేవి, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, సర్పంచు పాలకొండు సుధా, ఎంపీడీఓ సుజాతమ్మ సీఆర్పీలు పాల్గొన్నారు.

హెడ్మాస్టర్ రమేష్‌ను సన్మానించిన డీసీసీ బ్యాంక్ సిబ్బంది

పోరుమామిళ్ల : ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మంగళవారం పోరుమామిళ్ల డీసీసీ బ్యాంక్ సిబ్బంది పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాష్టర్ రమేష్‌ను శాలువా, పూలదండతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంక్‌లో కిడ్స్ ఖాతాల గురించి వివరించారు. పిల్లలు చిన్న వయసు నుండే పొదుపుకు అలవాటు పడితే జీవితంలో అవసరాలకు ఇబ్బందులు ఉండవన్నారు. బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ క్రిష్టారెడ్డి, సీఈఓ నరేష్‌కుమార్ పాల్గొన్నారు. అలానే స్థానిక ఏపీటీఎఫ్(257) ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

అత్యంత గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి

బద్వేలు అర్బన్ : సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మీనాక్షిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమని అన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి కె.బ్రహ్మయ్య, అసోసియేట్ అధ్యక్షులు గంజికుంటపుల్లయ్య, కోశాధికారి గంగన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిచ్చయ్య, ఉపాధ్యక్షులు నరసరాజు, గురుస్వామి, శ్రీరాములు, కార్యదర్శులు ఆనందరావు, ప్రసాద్, సుబ్బరాయుడు, రాఘవరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గీతాంజలి పాఠశాలలో శివరామిరెడ్డి, సూర్యకుమారిలను సత్కరిస్తున్న సిబ్బంది

సమాజ మార్గదర్శకులు గురువులే

సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని బద్వేలు మండల ఎంఈఓలు చెన్నయ్య, ప్రమీలలు పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మార్సీలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను, ఎమ్మార్సీ సిబ్బందిని సన్మానించారు.



బద్వేలు అర్బన్ ఎమ్మార్సీలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓలు



పోరుమామిళ్ల: రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తునదృశ్యం



అట్లూరు: సచీంద్ర బాబును సన్మానిస్తున్న దృశ్యం



కలసపాడు: ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

నాడు పింఛన్ కోసం అవస్థలు పడేవారు

ప్రొద్దుటూరు : చంద్రబాబు ప్రభుత్వ హయాంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పింఛన్ తీసుకోవాలంటే నానా అవస్థలు పడేవారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో వలంటీర్లు ఒకటో తేదీ వేకువజామునే ఇంటి వద్దకు వచ్చి పింఛన్ ఇస్తున్నారన్నారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని అర్హులకు నూతనంగా 665 పింఛన్లు మంజూరయ్యాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ పింఛన్ల కానుక పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 13,226 పింఛన్లు ఇచ్చేవారని, ప్రస్తుతం కొత్తగా 665 మంజూరయ్యాయన్నారు. పింఛన్ వయసును 65 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. ఎంపీపీ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి, చంద్రబాబు ప్రభుత్వానికి తేడాను గమనించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆసం దస్తగిరిరెడ్డి, ఇంజేటి రెడ్డమ్మ, ఎంపీడీఓ కుళ్లాయమ్మ, ఎంపీటీసీలు మేరి, మహబూబ్ బాషా, ఓబయ్య యాదవ్, పేరం సునీత, వసుంధర రాజకుళ్లాయప్ప, సర్పంచ్ గద్దా మోషా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, మునివర, లక్ష్మీనారాయణరెడ్డి, శంకర్, నక్యం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

ప్రొద్దుటూరు : ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ రూరల్ ప్రాజెక్టు సీడీపీఓ వి.అరుణకుమారి తెలిపారు. పోషణ మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని కామనూరు అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. కిచెన్ గార్డెన్‌ను పెంచిన సిబ్బందిని సీడీపీఓ అభినందించారు. గార్డెన్‌లోని ఆకు కూరలను పంచిపెట్టారు. పోషకాహార ప్రాధాన్యతను తెలియజేసేందుకే ప్రభుత్వం ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కళావతి, రఫియా, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఓబుళరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఊర్మిళ, సుజాత పాల్గొన్నారు. అనంతరం బంకచిన్నాయపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించి పోషకాహార ప్రాధాన్యతను వివరించారు.



కిచెన్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న సీడీపీఓ

260 మందికి వైద్య పరీక్షలు

చాపాడు : మండల పరిధిలోని బద్రిపల్లె పంచాయతీలోని బద్రిపల్లె, నెర్రవాడ గ్రామాల్లో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి 260 మందికి వివిధ రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఇదే క్రమంలో మధ్యాహ్నం నుంచి గృహ సందర్శనలో భాగంగా ఇళ్లకు పరిమితమైన దీర్ఘకాలిక రోగులను పరీక్షించి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే పోషహార పదార్థాల పంపిణీపై అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పోహకాహారంపై వివరించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీసీ పర్యవేక్షకులు రమేష్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీనివాసులు, ఏఎన్ఎం జాస్లీన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నెర్రవాడలో రోగిని పరీక్షిస్తున్న వైద్యాధికారి

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం తనిఖీ

బి.కోడూరు : బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఐత్రంపేట హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌తోపాటు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చంద్రహాసరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో ప్రజలకు వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయి, అన్నిరకాల మందులు, పరీక్షలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా అని వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కిరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్‌హెచ్‌పీ, సచివాలయ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లల నమోదు వంద శాతం నమోదు చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలన్నారు. అనంతరం వైద్య సిబ్బందికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగమణి, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, సీహెచ్ఓ గౌతమి, ఏఎన్ఎం మల్లిక, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చంద్రహాసరెడ్డి

రేపు ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

పోరుమామిళ్ల : శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా రేపు (గురువారం) పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు పెసల నరసింహులు తెలిపారు. 7వ తేదీ ఉదయం 6 గంటలకు వేణుగోపాలస్వామి, మహాలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, 7 గం॥ అలంకరణ, లక్ష తులసీదళ అర్చన, 10 గంటలకు మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన ఉంటుందని, మహిళలు పూజా ద్రవ్యములు తెచ్చుకోవాలన్నారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణం ఉంటుందన్నారు. కళ్యాణ అనంతరం భక్తులకు భోజన సదుపాయం ఉంటుందన్నారు. సాయంత్రం గ్రామోత్సవం, భజన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

ప్రొద్దుటూరు క్రైం : సనాతన ధర్మంపై వ్యాఖ్యలు చేసిన తమిళనాడు సీఎం స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు ఆర్యవైశ్యసభ అధ్యక్షుడు బుశెట్టిరామ్మోహన్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం వన్‌టౌన్ సీఐ రాజారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఉదయనిధి స్టాలిన్, ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

మైదుకూరు : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చని జీవీ సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనాథ్ అన్నారు. పోషణ్ మాసోత్సవాల సందర్భంగా మండలంలోని సుంకుగారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డలు అంగవైకల్యం లేకుండా ఆరోగ్యంగా పుడుతారని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్ఓ పవన్, సూపర్‌వైజర్ జనార్ధన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

■ పట్టణంలోని కొత్తకొట్టాలు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసోత్సవాల సందర్భంగా పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ శ్రీదేవి మాట్లాడారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వైజర్ ప్రశాంతి, పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు నియాజున్, రిజ్వానా, చంద్రకళ, శారద పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

అట్లూరు : భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని మండల ఉపాధ్యక్షుడు రాజోలు సుబ్బారెడ్డి, కామసముద్రం సర్పంచ్ ఆర్వీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపీడీఓ సుజాతమ్మ, మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు వారి శాఖల ద్వారా జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. అనంతనరం వారు మాట్లాడుతూ కామసముద్రం రెవెన్యూ పొలంలోని సర్వే నెంబరు 469లో 3 ఎకరాలా 99 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆదివారం యంత్రాలతో చదును చేసి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంఈఓ విలియంరాజు, ఏఈలు విజయ్‌కుమార్, రవితేజ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా నిరుద్యోగులకు ఉపయోగకరం

బద్వేలు అర్బన్ : జాబ్‌మేళా ద్వారా విద్యార్థులు తమలోని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు వీలుపడుతుందని అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఎస్.గురుమోహన్, నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ జి.రమణమ్మలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒకవైపు చదువుకుంటూనే ఉద్యోగాలు సాధించేందుకు ఇటువంటి జాబ్‌మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు సచివాలయ వ్యవస్థ, వలంటరీ వ్యవస్థ, ఏపీపీఎస్సీ, ఇతర ప్రభుత్వ శాఖల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిందని అన్నారు. సుమారు 20 ప్రముఖ కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాలో 702 మంది నిరుద్యోగ యువతీయువకులు హాజరవ్వగా ఇంటర్వ్యూల ద్వారా 233 మందిని ఎంపిక చేసి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోపాలస్వామి, ఆర్.వి.సాయిక్రిష్ణ, మున్సిపాలిటీ నాయకులు శివయ్య, కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఏపీఎస్ఎస్‌డీసీ అధికారులు శ్రీనివాసులు, వినోద్‌కుమార్, మోహన్, మల్లికార్జున, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడా చైర్మన్ గురుమోహన్

అర్హత ఉన్న ప్రతిఒక్కరికి పింఛన్లు

గోపవరం : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వైఎస్సార్ పింఛన్ కానుక మంజూరవుతుందని బ్రాహ్మణపల్లె సర్పంచ్ కలువాయి లక్ష్మీదేవి పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లె సచివాలయం పరిధిలో సెప్టెంబర్ నెలకు సంబంధించి కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు సర్పంచ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిని వృద్ధులు ఎవరి ప్రమేయం లేకుండానే నేరుగా వలంటీర్ ద్వారా సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న వెంటనే పింఛన్ మంజూరవుతుందన్నారు. ప్రతి నెల 1వ తేదీనే పింఛన్ల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్‌దారులు వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వ పాలన పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోషే, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీజ, వలంటీర్లు పాల్గొన్నారు.



వృద్ధుడికి పింఛన్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ లక్ష్మీదేవి

సదరం క్యాంపులో 168 మందికి పరీక్షలు

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక జిల్లా ఆస్పత్రిలో నిర్వహించిన సదరం ప్రత్యేక క్యాంపులో 168 మందికి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేశారు. ప్రొద్దుటూరుతో పాటు చుట్టు పక్కల మండలాల్లోని ప్రజలు ఆర్థో, ఈఎన్‌టీ, ఆప్తాల్మిక్ విభాగాల్లో వైకల్య పరీక్షలు చేయించుకున్నారు. జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు ప్రత్యేక సదరం శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ నెల 8వ తేదీ కూడా ప్రత్యేక సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూలో నిల్చున్న అభ్యర్థులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కాశినాయన : గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు అప్రమత్తంగా ఉండాలని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, ఆశ నోడల్ అధికారి శారదలు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలన్నారు. టీబీ, లెప్రసీ, ఎన్‌సీడీ, ఏఎన్‌సీ, పీఎన్‌సీ వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆశ వర్కర్లు ప్రతి నిత్యం గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వ్యాధులపై సూచనలు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో ఆరోగ్య విస్తరణాధికారులు నరసింహారెడ్డి, సుబ్బరాయుడు, హెల్త్ సూపర్‌వైజర్లు బాలయ్య, హుస్సేనమ్మ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తహీనతపై గర్భిణులకు అవగాహన అవసరం

ప్రొద్దుటూరు క్రైం : రక్తహీనత ఉన్న గర్భిణులకు అవగాహన కల్పించాలని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కామనూరు పీహెచ్‌సీలో మంగళవారం నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ పౌష్టికాహారం లోపాన్ని తొలగించే లక్ష్యంతో పోషన్‌మహా మాసోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మండల పరిధిలోని సోములవారిపల్లె గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హనీఫ్‌బాబా మాట్లాడుతూ వర్షాల సీజన్ ప్రారంభమైనందున ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ శోభారాణి, సూపర్‌వైజర్ బీపీ వరప్రసాద్, చంద్రకళ, సీహెచ్ఓలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.